క్లుప్తంగా

పార్టీ పటిష్టతకు చర్యలు తీసుకోండి

ఠాక్రేకు శివకుమార్ వినతి



మాణిక్‌రావు ఠాక్రేతో శివకుమార్

తుర్కయంజాల్: నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై టీపీసీసీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్‌రావు ఠాక్రేకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొత్తకుర్మ శివకుమార్ గాంధీభవన్‌లో వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు శివకుమార్ తెలిపారు.

'ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోండి'

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో సెలవు దినాల్లోనూ తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలలు ఆదివారం తరగతులు నిర్వహిస్తున్నాయని ఎంఈఓ సర్దార్‌నాయక్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ఎంఈఓ స్పందించి ఆదివారం తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు పాఠశాలల ఫీజు దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న పత్యానాయక్

ఆమనగల్లు: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంగా మారిందని జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడు పత్యానాయక్ అన్నారు. పట్టణానికి చెందిన సరళాదేవికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో రూ.9వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఈ మేరకు పట్టణంలో ఆదివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో పత్యానాయక్ బాధితురాలికి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు దోనాదుల కుమార్, మాజీ వార్డు సభ్యుడు పూసల సత్యం, నాయకులు నిరంజన్‌గౌడ్, రామకృష్ణ, రాములు, మల్లేశ్‌నాయక్, అల్లాజీ, వెంకటేశ్, రమేశ్, యాదయ్య, రమేశ్‌నాయక్, శివకుమార్, ఆనంద్, పురుషోత్తం, గణేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేద్దాం

బీజేపీ కన్వీనర్ శ్రీశైలం



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

మంచాల: గ్రామాల్లో బీజేపీని బలోపేతం చేయాలని పార్టీ గ్రామ కన్వీనర్ మోర శ్రీశైలం అన్నారు. ఆదివారం లోయపల్లి గ్రామంలో బీజేపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. పార్టీకోసం పనిచేసేవారికి తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం బూత్ కమిటీలను నియమించారు. 75వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా రాజు, 76వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా మహేశ్, 77వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా రమేశ్‌గౌడ్, 78వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా జగదీశ్‌ను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకట్, నర్సింహ, వెంకటేశ్, రాజు, సురేశ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఆలయ నిర్వాహకులు

యాచారం: మండల పరిధిలోని తక్కళ్లపల్లి–కొత్తపల్లి గ్రామాల మధ్యనున్న వేంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. దాతల సహకారంతో వచ్చిన రూ.8లక్షల నిధులతో గుట్టపైకి ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. దేవాలయ అభివృద్ధికి దాతలు మరిన్ని నిధులు అందించాలని నిర్వాహకులు కట్టెకొమ్ముల నారాయణరెడ్డి కోరారు. వచ్చే నెలలో వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాలు ఉంటాయని, ఆలోపు నిర్మాణ పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు నారాయణరెడ్డి తెలిపారు.

ప్రభుత్వ భూమిలో గుడిసెలు

- అడ్డుకునేందుకు పోలీసుల యత్నం
- చీకటి పడేవరకు ఉద్రిక్తత



గుడిసెలు వేసేందుకు ప్రయత్నిస్తున్న వారిని అడ్డుకుంటున్న పోలీసులు

హయత్‌నగర్: పలుగు పారా పట్టారు... కర్రలు కవర్లు తెచ్చారు... పిల్లా పాపల్ని వెంటబెట్టుకుని పేదలంతా తమ గూడును నిర్మించుకునేందుకు కుంట్లూర్ వైపు వందల సంఖ్యలో కదిలారు. భూ పోరాటంలో భాగంగా ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్‌మెట్టు మండలం కుంట్లూర్‌లోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసేందుకు వందల మంది అక్కడికి చేరుకున్నారు. ఎవ్వరికి వారు గుడిసెల వేసుకుంటుండగా పోలీసులు, రెవెన్యూ సిబ్బంది అక్కడికి చేరుకుని అడ్డుకునేందుకు యతిన్చగా వారికి పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. స్థలాన్ని ఖాళీ చేసేందుకు ససేమిరా అనడంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. వివరాల ప్రకారం.. కుంట్లూర్ 215 నుంచి 224 వరకు ఉన్న సర్వే నెంబర్‌లలో సుమారు వంద ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇది భూదాన్ భూమి అని కొందరు వాదిస్తుంటే కాదు తమకు చెందినదే ప్రైవేటు వ్యక్తులు వాదిస్తున్నారు. ఈ మేరకు కోర్టులో వివాదం కొనసాగుతోంది. కొంత కాలంగా ఇక్కడ గుడిసెలు వేసేందుకు పలుమార్లు యత్నించారు. ఈ క్రమంలో ఆదివారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు జెండా పాతి ప్రారంభించారు. వందల సంఖ్యలో పేదలు గుడిసెలు వేస్తుండగానే పోలీసులు, రెవెన్యూ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. స్థలాన్ని ఖాళీ చేయాలని ఏసీపీ పురుషోత్తం రెడ్డి, తహసీల్దార్ అనితారెడ్డి వారికి నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. అయినా వారు ఖాళీ చేయకుండా వాగ్వాదానికి దిగారు. ప్రాణాలైనా వదులుతాం కానీ ఖాళీ చేయమని భీష్మించారు. పోలీసులు పెద్ద ఎత్తున మోహరించడంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. అటు సీపీఐ కార్యకర్తలు, ఇటు పోలీసులు మోహరించడంతో చీకటి పడేవరకు ఉద్రిక్తత కొనసాగింది.

"కేసులు నమోదు చేస్తాం

ప్రభుత్వ భూమిని ఆక్రమించేవారిపై కేసులు నమోదు చేస్తాం. ఇళ్ల స్థలాలకోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలి. అర్హత ఆధారంగా ప్రభుత్వమే డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయిస్తుంది.

– అనితారెడ్డి, తహసీల్దార్

సమస్యలపై నిరంతరం పోరాడండి

కాంగ్రెస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి పిలుపు

ఇబ్రహీంపట్నంరూరల్: నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై కాంగ్రెస్ కార్యకర్తలు పోరాటం చేయాలని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆదిబట్ల మున్సిపాలిటీ మంగళ్‌పల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం తొర్రూర్‌లోని మల్‌రెడ్డి రంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వంపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేసి అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రశ్నించాలని సూచించారు. ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు .

వార్డు అధ్యక్షుడి నియామకం

ఆదిబట్ల మున్సిపాలిటీ మంగళ్‌పల్లి వార్డు కాంగ్రెస్ నూతన అధ్యక్షులను నియమించారు. 4వ వార్డు అధ్యక్షుడిగా పల్లాటి యాదగిరి, 12వ వార్డు అధ్యక్షుడిగా సీహెచ్.సత్యనారయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం.ఏ జహంగీర్‌ఖాన్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జంగయ్య, అశోక్, మాజీ ఉప సర్పంచ్ రాములు, ఎంఆర్ఆర్ ఉపాధ్యక్షుడు సురేశ్, సీహెచ్ రమేశ్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు .



మల్‌రెడ్డి రంగారెడ్డితో మంగళ్‌పల్లి కాంగ్రెస్ శ్రేణులు

ఆలయాభివృద్ధికి రూ.50 వేల విరాళం



విరాళం అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

తలకొండపల్లి: మండల కేంద్రంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ అన్నారు. దైవ మార్గంతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తందున్నారు. శిథిలమైన ఆలయాల మరమ్మతులతో పాటు, నూతన ఆలయాల నిర్మాణానికి ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. చెన్నకేశవస్వామి ఆలయ కమిటీ సభ్యులు రథసప్తమి సందర్భంగా జాతర ఉత్సవాల నిర్వహిస్తామని.. ఈ సందర్భంగా ఆలయ తేరు (రథం) నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని జెడ్పీటీసీని కోరారు. వెంటనే స్పందించిన ఆయన ట్రస్టు ద్వారా చెన్నకేశవ స్వామి ఆలయాభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ మేరకు ఆదివారం ట్రస్టు సభ్యులచే రూ.50వేలను తలకొండపల్లిలో కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, రవి, నర్సింహ, శ్రీను, దశరథం, రమేశ్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి చేయూత

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లికి చెందిన వెంకటమ్మ నూతనంగా ఇంటి నిర్మాణం ప్రారంభించింది. ఇంటి నిర్మాణ సామగ్రి డబ్బులు లేక పనులు నిలిచిపోయాయి. దీంతో విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ ట్రస్ట్ ద్వారా ఇంటి నిర్మాణం చేపడతామని భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం ట్రస్టు నుంచి స్టీల్, సిమెంట్, కంకర, ఇటుక, ఇసుక, తదితర మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మైసయ్య, రాజశేఖర్, డేవిడ్, రేణురెడ్డి పాల్గొన్నారు.

పరామర్శ

తలకొండపల్లి: మండల పరిధిలోని వెంకట్రావ్‌పేట్‌కు చెందిన రాములమ్మ (53) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. స్థానిక సర్పంచ్ హైమావతి, రమేశ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.2,500 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీదేవిరఘురాం, ఉప సర్పంచ్ రవి, లింగం, శ్రీశైలం, చంద్రయ్య, జంగయ్య, రఘురాములు పాల్గొన్నారు.

నోబుల్ పార్క్ హౌసింగ్ సొసైటీ కమిటీ ఎన్నిక

షాద్‌నగర్: మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో నోబుల్ పార్క్ హౌసింగ్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడుగా సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా అబ్దుల్‌కరీం, వెంకట్‌రాంరెడ్డి, కార్యదర్శిగా మల్లిఖార్జున్‌గౌడ్, ఉపకార్యదర్శులుగా సందీప్‌సింగ్, వెంకటేష్, కోశాధికారిగా ఉదయ్‌కుమార్, సభ్యులుగా గోపాల్‌రెడ్డి, సంతోష్, రఘునందన్, సుబ్రమణ్యశర్మ, రహమద్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

జాతీయ అవార్డుకు ముట్పూర్ సర్పంచ్

కొందుర్గు: మండలం పరిధిలోని ముట్పూర్ గ్రామ సర్పంచ్ ఎస్ నర్సింహ్మారెడ్డి బహుజన సాహిత్య జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో చేసిన విశేష కృషికి బహుజన సాహిత్య అకాడమీ వారు తనను ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని పేర్కొన్నారు. తన కృషిని గుర్తించి అవార్డును అందజేస్తున్న బహుజన జాతీయ అకాడమీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నర్సింహ్మారెడ్డి తెలిపారు.

గోమాతను పూజిస్తే సకల దేవతలను పూజించినట్లే

వాసవీక్లబ్ అధ్యక్షుడు నవీన్‌కుమార్

షాద్‌నగర్: గోమాతను పూజిస్తే సకల దేవతలను పూజించినట్లేనని వాసవీక్లబ్ అధ్యక్షుడు గార్లపాటి నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం అమావాస్యను పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలోని చౌడమ్మగుట్ట ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలోని శ్రీకృష్ణ గోశాలలో నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతిఒక్కరు భగవన్నామ స్మరణను అలవర్చుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు గో సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రఘుపతిరావు, వాసవీక్లబ్ కార్యదర్శి వెంకటరమణ, దొంతుపాండురంగయ్య, శ్రీనివాస్, యంసానిశ్రీనివాస్, ఆగీరు అనిల్‌కుమార్, నరేందర్, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

కోనోపర్పస్ మొక్కల తొలగింపు

గ్రామసభలో తీర్మానం

మొయినాబాద్‌రూరల్: మానవ మనుగడకు హాని కలిగించే నిషేధిత కోనోపర్పస్ మొక్కలను తొలగించాలని మూడు నెలల క్రితం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, నక్కలపల్లి గ్రామస్తుడు నిరంజన్‌గౌడ్ గ్రామస్తులతో కలిసి గ్రామ పంచాయతీలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీలో ఆదివారం నిర్వహించిన గ్రామసభలో హానికరమైన కోనోపర్పస్ మొక్కలను తొలగించాలని గ్రామస్తులు తెలపడంతో సర్పంచ్ ఈ తీర్మానాన్ని ఆమోదించారు. గ్రామంలోని కోనాపర్పస్ మొక్కలను గ్రామస్తులతో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ.. ప్రజలకు హాని కలిగించే కోనోపర్పస్ మొక్కలను గ్రామస్తులతో కలసి తొలగించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, బీఆర్ఎస్ మండల నాయకులు అంజయ్యగౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలి

జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి



యూజీడీ పనులు ప్రారంభిస్తున్న ఆచారి, యాదమ్మ

ఆమనగల్లు: మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి కోరారు. పట్టణంలోని 11వ వార్డులో ఆదివారం రూ.10 లక్షలతో నిర్మించే యూజీడీ నిర్మాణ పనులను కౌన్సిలర్ బైకని యాదమ్మతో కలిసి ఆచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా మున్సిపల్ పాలకవర్గం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు చెక్కల లక్ష్మణ్, చెన్నకేశవులు, విక్రంరెడ్డి, విజయ్‌కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు మేడిశెట్టి శ్రీధర్, పాషా, నాయకులు బైకని శ్రీశైలం యాదవ్, గోరటి నర్సింహ, శ్రీకాంత్‌సింగ్, రాములు, గిరియాదవ్, రాములు, పర్వతాలు, వెంకటేశ్, నర్సింహ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణానికి సహకారం



ఆలయ పునఃనిర్మాణానికి భూమిపూజ చేస్తున్న శ్రీనివాస్‌రావు, యాదయ్య తదితరులు

తలకొండపల్లి: పర్వత వర్ధిని రామలింగేశ్వ దేవాలయాభివృద్ధికి కృషి చేస్తామని దాత గార్లపాటి శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు యాదయ్య అన్నారు. శిథిలమైన ఆలయాన్ని పునఃనిర్మించేందుకు ఎల్లవేలలా సహకరిస్తామన్నారు. ఆదివారం మండల పరిధిలోని చుక్కాపూర్ రామలింగేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ పనులకు శ్రీనివాస్‌రావు, యాదయ్యలు, గ్రామస్తులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామస్తుల సహకారంతో ఆలయానికి పూర్వవైభవం తీసుకువస్తామన్నారు. ఆలయాభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టమ్మ, పట్టాభిరామశర్మ, ఆంజనేయశర్మ, వెంకటేశ్వరశర్మ, శ్యాంసుందర్‌శర్మ, చంద్రయ్య, రంగారెడ్డి, శ్రీనివాసురావు, పాండురెడ్డి, నారాయణరెడ్డి, యాదయ్య, మల్లయ్య, రఘుమారెడ్డి పాల్గొన్నారు.

విశాలమైన రోడ్లతో గ్రామాలకు మహర్దశ

ఎంపీపీ కృపేశ్

ఇబ్రహీంపట్నం రూరల్: విశాలమైన రోడ్లతో గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని ఎంపీపీ కృపేశ్ అన్నారు. ఎల్మినేడు నుంచి మంగళ్‌పల్లి సాగర్ హైవే వరకు రూ.60కోట్ల నిధులతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులను ఆదివారం ఎంపీపీ పోచారం వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్ల అభివృద్ధి ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. నియోజకవర్గ పరిధిలో రూ.536 కోట్ల నిధులతో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి రోడ్లను బాగు చేశారన్నారు. అన్ని గ్రామాల్లో రోడ్లు విశాలంగా ఉన్నాయన్నారు. రోడ్లు వెడల్పు కావడంతో భూముల ధరలకు రెక్కలొచ్చాయని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి, గ్రామ అధ్యక్షుడు రమేశ్, నర్సింహ, నవీన్ తదితరులు పాల్గొన్నారు .

ముగిసిన కేపీఎల్ టోర్నీ

కొందుర్గు: మండల కేంద్రంలోని వారం రోజులుగా కొనసాగుతున్న కొందుర్గు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈ టోర్నీలో 8 జట్లు పాల్గొనగా హైదరాబాద్ , ముంబాయి ఇండియన్స్ జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. ఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు విజయం సాధించగా ముంబాయి ఇండియన్స్ రన్నరప్‌గా నిలిచింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ప్రథమ బహుమతిగా హైదరాబాద్ జట్టుకు కొందుర్గు సర్పంచ్ ఆదిలక్ష్మి రూ. 30 వేలు నగదును అందజేశారు. ద్వితీయ బహుమతి అందుకున్న ముంబాయి ఇండియన్స్ జట్టుకు చౌరస్తా కహని నిర్వాహకులు రూ. 20 వేల నగదు బహుమతి అందజేశారు. వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్ మెమోంటోలను ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లు చిన్న రాజుగౌడ్, కావలి ప్రవీన్, సచిన్ సాయి, నాయకులు రామకృష్ణ, కావలి యాదయ్య, శ్రీను, చంద్రశేఖర్, సుందర్, ప్రభాకర్, మానయ్య, పెద్ది శ్రీను, రామయ్య గౌడ్, రమేష్ గౌడ్, నరేందర్ గౌడ్, శబ్బీర్, ప్రేమ్ కుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించండి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు యాదయ్య



మాట్లాడుతున్న యాదయ్య

తుర్కయంజాల్: పేదల ఇంటి స్థలాల కొరకు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఓరుగంటి యాదయ్య పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు పి.శివకుమార్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. నేటికీ పేదల ఇంటి స్థలాల కొరకు పోరాటాలు చేయడం దారుణం అన్నారు. తుర్కయంజాల్‌లోని పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వెంటనే ఇవ్వకపోతే ప్రభుత్వ భూముల్లో ఎర్ర జెండాలు పాతి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గువ్వల రాజు, పిల్లి కృష్ణ, భాస్కర్, శివకుమార్, యాదయ్య పాల్గొన్నారు.

క్రికెట్, వాలీబాల్ కిట్ల పంపిణీ



క్రికెట్ కిట్ అందజేస్తున్న ఐక్యత ఫౌండేషన్ సభ్యులు

ఆమనగల్లు: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్ కిట్లను అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇటీవల ఐక్య త ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సందర్శించిన సమయంలో విద్యార్థులు క్రి కెట్, వాలీబాల్ కిట్లను అందించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఆయన విద్యార్థులకు క్రికెట్, వాలీబాల్ కిట్లను సమకూర్చారు. ఆ కిట్లను ఆదివారం ప్రభుత్వ కళాశాల ఆవరణలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేశ్‌గౌడ్, అభినవ్ విద్యార్థులకు అందజేశారు.

ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: మండల పరిధిలోని ముద్విన్ గ్రామానికి చెందిన సైదులు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటికే పరిమితమయ్యాడు. దీంతో విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి ఫౌండేషన్ సభ్యుల ద్వారా బాధితుడికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్, యాదగిరి తదితరులు ఉన్నారు.

ప్రతి గీత కార్మికుడికి బీమా కల్పించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

ఏఐటీయూసీ నేత రామస్వామి

చేవెళ్ల: గీత పనివార్లకు ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించి 55 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి నెలకు రూ.3వేల పింఛన్ ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె. రామస్వామి డిమాండ్ చేశారు. చేవెళ్లలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర గీత పనివార్ల సంఘం క్యాలెండర్‌ను గీతపనివార్ల సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి గీత కార్మికుడికి ప్రభుత్వం పింఛన్ అందించి ప్రభుత్వ భూముల్లో ఈత మొక్కలు పెంచుకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు. గీత పనివార్ల సంఘంలో ప్రతి కార్మికుడు సభ్యత్వం తీసుకొని సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. మండల కేంద్రంలో సర్దార్ పాపన్న, దర్మభిక్షంగౌడ్, ప్రతాప్ లింగంగౌడ్‌ల విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రభులింగం, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, కేసారం సర్పంచ్ రమేశ్‌గౌడ్, గీత పనివాళ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌గౌడ్, నాయకులు ప్రభాకర్‌గౌడ్, మల్లేశ్, పాండు, సత్యనారాయణ, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పడకల్ జెడ్పీహెచ్ఎస్ 1995-96బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు

పేదల చదువుకు చేయూతనిద్దాం

పూర్వ విద్యార్థుల తీర్మాణం

తలకొండపల్లి: మండల పరిధిలోని పడకల్ జెడ్పీహెచ్ఎస్‌లో 1995–96వ సంవత్సరంలో పదోతరగతి చదివిన 40మంది పూర్వ విద్యార్థులు ఒక్కచోట చేరారు. ఆదివారం కుటుంబ సమేతంగా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఈ కార్యక్రమానికి వారికి గురువులను ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి శివయ్య మాట్లాడుతూ.. మన సంపాదనలో కొంత భాగం మనం చదివిన పాఠశాలాభివృద్ధికి కేటాయిద్దామన్నారు. పేద విద్యార్థుల చదువులకు చేయూతనందిస్తూ సమాజహితానికి పాటుపడదామన్నారు.